# పల్నాడు జిల్లా వార్త



## చేకూరి కుటుంబానికి ఎంపీ లావు పరామర్శ

**నరసరావుపేట,ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** పట్నానికి చెందిన ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ చేకూరి సాంబశివ రావు కుటుంబ సభ్యులను నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం పరామర్శించారు. ప్రముఖ వైద్యులు చేకూరి కోటేశ్వర రావు మాతృమూర్తి చేకూరి లింగమ్మ



గత రాత్రి స్వర్గస్తులైన సమాచారం తెలుసుకుని నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు వారి స్వగృహానికి వెళ్లారు.బుధవారం రాత్రి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చేకూరి వీరయ్య కు మనోధైర్యం తెలిపారు. ఎంపీ వెంట జనసేన ఇంచార్జి సయ్యద్ జిలానీ, ఎం ఏ ఎం విద్యాసంస్థల చైర్మన్ మేదరమెట్ల రామేష్ గిరి రావు, డాక్టర్ ఉన్నం మల్లిఖార్జున రావు , బద్దుల రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## మదమంచిపాడులో నువ్వా నేనా అన్నట్లు

# ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**వినుకొండ,ఏప్రిల్8,ప్రభాతవార్త:** శ్రీ మదమంచిపాటి వీరాంజనేయ స్వామివారి తిరునాళ్ల వేడుకల్లో భాగంగా మండలంలోని మదమంచిపాడులో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు సాగుతున్నాయి. ఈ ప్రదర్శనను తిలకించేందుకు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు కమిటీ ప్రెసిడెంట్ మక్కెన వెంకటరావు,వైస్ ప్రెసిడెంట్,మాజీ ఎఎంసీ



బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. రైతు కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రెండో రోజు పోటీల్లో భాగంగా నాలుగు పళ్ళ సైజు 900 కేజీల విభాగం ఎడ్ల బలప్రదర్శనలు ప్రారంభమయ్యాయని రైతు కమిటీ సభ్యులు వెల్లడించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మేలు రకం ఒంగోలు గిత్తలు తమ బలాన్ని ప్రదర్శిస్తుండటంతో పోటీలు ఉత్కంఠభరితంగా చైర్మన్ అనుమోలు సుబ్బారెడ్డి,మాదాల చిరంజీవి,మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కుంటా కోటిరెడ్డి,ప్రస్తుత చైర్మన్ పోకా సుబ్బారావు పాల్గొన్నారు. అలాగే నాగండ్ల వెంకట రామయ్య, గారిమిడి నారాయణ,మక్కెన సుబ్బారావు,కూచిపూడి సుబ్బారావు,సురా బత్తిని హనుమంతరావు,రొడ్డా నాగిరెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి,ఆళ్ల గురవారెడ్డి,కొత్త వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొని పోటీలను పర్యవేక్షించారు.

## తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

**వినుకొండ,ఏప్రిల్8,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. గత అధికార పార్టీ లేకపోయినా ప్రజలతో మమేకమై పని చేశారని అన్నారు. సర్పంచ్ పదవి మహోన్నతమైనదని,దాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో పంచాయతీ,స్థానిక



దౌర్జన్యాలను,అరాచకాలను ఎంతో ధైర్యంగా ఎదుర్కొని నిలిచారని అభినందించారు. గత ఐదేళ్లలో ఎన్నో అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పార్టీకి కట్టుబడి పనిచేశారని గెలిచినా,ఓడినా పార్టీ జెండాను వదలకుండా పార్టీ బలోపేతం కోసం చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ,కూటమి ఘన విజయం సాధించడంలో కృషి ఎంతో ఉందని చెప్పారు. గ్రామ స్థాయిలో పార్టీ బలంగా నిలబడటానికి ముఖ్య కారణం సర్పంచులే అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి మీరు అందించిన సేవలు అమూల్యమని,స్వార్థం లేకుండా ప్రజలకు సేవలందించారని కొనియాడారు. పదవిలో ఉన్నా సంస్థల ఎన్నికలు జరగనున్నాయని,ఈ ఎన్నికలు పార్టీతో పాటు భవిష్యత్తుకు కూడా ఎంతో కీలకమని తెలిపారు. స్థానిక సంస్థల నిర్వహణలో పెద్ద మార్పులు రాబోతున్నాయని,ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుతో మహిళలకు రాజకీయాల్లో మరింత అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అన్ని వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించడంలో టీడీపీ,కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పై భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికం : యాగంటి

మాచర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై జరిగిన దాడిని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు ఖండించారు. రాజధాని అమరావతి అంశంపై జగన్‌రెడ్డి వైఖరిని ప్రశ్నించినందుకే మీడియా సంస్థపై భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. మాజీ మంత్రులు సైతం రౌడీ మూకలతో కలిసి దాడికి పాల్పడటం అత్యంత దుర్మార్గమని, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను



హరించడమేనని యాగంటి విమర్శించారు. ఎదుటివారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులకు దిగడం వైసీపీ పార్టీ నైజమని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి రాక్షస కృత్యాలకు తావులేదని యాగంటి స్పష్టం చేశారు. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి నిజాలను నిర్భయంగా రాసే నిప్పుకణిక. వాటిని గుప్పెట్లో పెట్టుకొని అణచివేయాలని చూడటం అవివేకం అన్నారు. జగన్‌రెడ్డి అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి సొంత పార్టీలో ఎదురవుతున్న వ్యతిరేకత నుంచి బయటపడటానికి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలపై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా మీడియా గొంతునొక్కే ప్రయత్నం చేశారని, దాని పర్యవసానమే 11 సీట్లకు పరిమితం కావాల్సి వచ్చిందన్నారు. ఆంధ్రజ్యోతి రాతలు ఎప్పటికీ ప్రజాపక్షమేనని యాగంటి స్పష్టం చేశారు.

## చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మండలంలోని ములకలూరు గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద తెలుసుకున్నారు. ముఖ్యంగా తడి చెత్త నుంచి తయారయ్యే సేంద్రియ ఎరువు భూమి ఉరుకును పెంచుతుందని, పంటల దిగుబడిని



బాబు పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలు పొడి చెత్త, తడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆ చెత్తను రీసైక్లింగ్ చేసి పొలాలకు ఉపయోగపడే ఎరువుగా తయారు చేస్తున్న షెడ్లను దగ్గరగా చూసి, అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారి పని తీరు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నాయకులతో కలిసి ఈ ప్రక్రియ ఎలా జరుగుతోంది, దాని వల్ల రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలు ఏమిటి అనే విషయాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. అలాగే చెత్తను సరిగ్గా వేరు చేయడం ద్వారా గ్రామంలో పరిశుభ్రత పెరిగి, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని చెప్పారు. ప్రజలు తప్పనిసరిగా చెత్తను వేరు చేసి ఇవ్వాలని, ఈ విధానాన్ని ప్రతి ఇంట్లో అమలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సూచించారు. గ్రామ అభివృద్ధికి, పరిశుభ్రమైన వాతావరణానికి ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి తగిన సూచనలు సలహాలు చేశారు.

# పత్తి లారీలో చెలరేగిన భారీ మంటలు

### గణపవరంలో తప్పిన పెను ప్రమాదం..

**నాదెండ్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** నాదెండ్ల మండలం గణపవరం గ్రామం వద్ద బుధవారం ఒక భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భారీ స్థాయిలో దూది (కాటన్) లోడుతో వెళ్తున్న ఒక లారీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. లారీలోని పత్తికి మంటలు అంటుకోవడంతో క్షణాల్లోనే అవి లారీ అంతటా వ్యాపించి దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. హైవేపై ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు ఎగసిపడటంతో స్థానికులు, అటుగా వెళ్లే ఇతర వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, అదృష్టవశాత్తూ లారీ డ్రైవర్ అప్రమత్తమై వెంటనే వాహనం దిగిపోవడంతో ప్రాణాపాయం తప్పింది.



ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో మంటలు పక్కకు వ్యాపించకుండా పెను ప్రమాదమే తప్పింది. అయినప్పటికీ, మంటల తీవ్రతకు లారీలోని అత్యధిక భాగం దూది దగ్ధమై భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న నాదెండ్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఆ ప్రాంతంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఇంజిన్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయా లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జరిగిన ఆస్తి నష్టంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**నరసరావుపేట క్రైమ్, ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెట్లూరు వారి పాలెం గ్రామానికి చెందిన మరియబాబు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలంలోనే కుప్పకూలిన మరియబాబును స్థానికులు ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు సమాచారం. కాగా మరియా బాబు భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్నారు.



# జగన్,వైకాపా దుష్ప్రచారాన్ని పట్టించుకోవద్దు : ప్రత్తిపాటి

**-రాజకీయాలకు పనికిరాని అసమర్థులు మాటలకు సమాధానం చెప్పాల్సిన పనిలేదు**

**-కూటమిప్రభుత్వం ప్రజలకు మాత్రమే జవాబుదారు**

**-చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ధోకా ఉండదు**

యడ్లపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : మండలంలో రూ. 20లక్షల అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై వైసీపీ దిగజారుడు విమర్శలు చేస్తోందని, ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా అనుకూల మీడియాలో అసత్య



ప్రచారం చేయిస్తోందని, ఐదేళ్లలో రాష్ట్రంపై అప్పులు, ప్రజలపై పన్నుల భారం మోపిన వారు, నేడు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని తప్పుపట్టడం హాస్యాస్పదంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన జాలాది, ఉప్పరపాలెం గ్రామాల్లో పర్యటించి, రూ. 20లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ధోకా ఉండదు..ప్రజల సంతృప్తి మేరకు మరింత సంక్షేమం, అభివృద్ధి చేయాలన్న సంకల్పం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, నిధుల కొరతవల్లే కొంత ఆలస్యమవుతోందన్నారు. పంచాయతీ నిధుల్ని అధికారులు, స్థానిక నాయకులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎక్కడా మారుమూల గ్రామంలో కూడా చిన్న రోడ్డు వేయని వారు.. నేడు పనిచేస్తున్న ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ధోకా ఉండదని, ఆయన నాయకత్వంలో ప్రజలకు మేలు తప్ప, ఎన్నడూ కీడు జరిగింది లేదన్నారు. గతపాలకులు కేవలం దోపిడీకోసమే రాష్ట్రాన్ని పాలించారని, వారిని నమ్మి తాము ఎంత నష్టపోయామో ప్రజలు కూడా గుర్తించాలని ప్రత్తిపాటి హితవుపలికారు. కేవలం 20 నెలల్లోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లతో పాటు, అనుసంధాన రహదారులు పూర్తిచేశామని, చంద్రబాబు అభివృద్ధి పనుల అమల్లో ఎంత పట్టుదలతో ఉన్నారో చెప్పడానికి ఇదే నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. జగన్..వైసీపీనేతల దుష్ప్రచారాన్ని పట్టించుకోవాల్సిన పనిలేదని, మంచి నాయకత్వం ఉంటేనే ప్రజలకు మంచి జరుగుతుందని, జగన్.. వైసీపీనేతలు చేసే విషప్రచారాన్ని పట్టించుకోకుంటే, వారి నోళ్లే మూతపడతాయని ప్రత్తిపాటి చెప్పారు. వారు చేసే దుష్ప్రచారానికి స్పందిస్తూ పోతే, ఐదేళ్లు అదే సరిపోతుందన్నారు. నమ్మకంతో కూటమిపార్టీలను గెలిపించిన ప్రజలకు మాత్రమే తాము జవాబుదారులుగా ఉంటామని, రాజకీయాలకు పనికిరాని అసమర్థుల వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన పనిలేదని, వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గ్రామ నాయకులు అల్లూరి ప్రసాద్, సర్పంచ్ బాబు, అంకమ్మరావు, సుమలత, వీర్ల అంకమ్మ, పెద్ద అంకమ్మ, రవి, కళ్యాణ్, ఎర్రాబ్బాయి, వెంకట్రావు, పోలురాజు, యేబు, ఎంపీడీవో, డిఇలు, అధికారులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృత్యు ద్వారంగా మారిన

# సత్తెనపల్లి రహదారి

**-గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు, పట్టించుకోని అధికారులు**

**-సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన**

**సత్తెనపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** సత్తెనపల్లి మెయిన్ రోడ్, ముఖ్యంగా తాలూకా నుండి ఐదు లాంతర్ల సెంటర్ వద్ద ఉన్న వేణు గోపాల స్వామి ఆలయం వరకు వెళ్లే మార్గం చాలా ప్రమాదకరంగా మారింది. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ రహదారి మధ్యలో ఎత్తు పల్లాలు వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజుల వ్యవధిలోనే ఈ రోడ్డు



కారణంగా భార్యాభర్తల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సత్తెనపల్లి సమితి ఆధ్వర్యంలో బుధవారం సత్తెనపల్లి పట్టణంలోని ప్రమాదాలకు నిలయంగా మారిన ఎత్తుపల్లాల రహదారి వద్ద పాలకుల సంబంధిత అధికారుల తీరును నిరసిస్తూ, వెంటనే స్పందించి యుద్ధప్రాతికన రోడ్డు మరమ్మతులు నిర్వహించాలని కోరారు.

రహదారి ఎత్తు పల్లాలు ఉండటం ముఖ్యంగా రాత్రి సమయాల్లో మరియు వర్షాకాలంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. చిన్న పొరపాటు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తోంది అనడానికి ఈరోడ్డే నిదర్శనం. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ, ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. రహదారి పరిస్థితి గురించి ముందుగా అవగాహన లేకపోవడం వల్ల కొత్తగా ఈ రహదారిపై ప్రయాణించే వాళ్లకు ప్రమాదం జరిగే అవకాశం మరింత ఎక్కువగా ఉంది. దీంతో అకస్మాత్తుగా వాహనంపై నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకోవడానికి నాయకులు సంబంధిత అధికారులు స్వయంగా ఈ రహదారిపై ఒకసారి నడుచుకుంటూ వెళ్లి పరిస్థితిని పరిశీలిస్తే వారికి సమస్య ఎంత పెద్దదో మరింత స్పష్టంగా తెలుస్తుంది. అప్పుడు ఈ సమస్య తీవ్రత అర్థమై, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని భారత కమ్యూనిస్టు పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. తొలుత ప్రమాదం పరితంగా మారిన ఎత్తు పల్లాల రహదారిని సిపిఐ ప్రతినిధి వర్గం పరిశీలించడం జరిగింది. ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనది. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ఉండేందుకు వెంటనే ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని, ద్విచక్ర వాహన చోదకుల ప్రాణాలను కాపాడాలని పట్టణ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఈ సి రెడ్డి అంజిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఆర్ శేషయ్య, జాలాది సాయి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ జడ్జిగా ఎంపికైన యమునకు ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి' అభినందన

**చిలకలూరిపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది సాతులూరి భాగ్యరావు కుమార్తె యమున సివిల్ జడ్జిగా ఎంపికైన విషయం విదితమే. ఈసందర్భంగా ఆమె స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సివిల్ జడ్జిగా ఎంపికైన యమునను ఎమ్మెల్యే అభినందించి, శాలువాతో సత్కరించారు.



అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాగ్యరావు కుమార్తె యమున సివిల్ జడ్జిగా ఎన్నికవడం సంతోషంగా ఉందని, మొదటి ప్రయత్నంలో అవకాశం చేజారిన అధైర్య పడకుండా, రెండో ప్రయత్నంలో ఆమె పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని, మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి, కఠోర శ్రమతో సివిల్ జడ్జిగా ఎంపికైన యమున విజయం ఈతరం యువతకు ఒక గొప్ప స్ఫూర్తిదాయకం అని అన్నారు.

### గణపవరంలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలో చిలకలూరిపేట పట్టణానికి చెందిన గుడివల్లి నాగభూషణం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన అమృత హైరిచ్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి



ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ప్యూరిఫైర్ విధానాన్ని, పరికరాల పనితీరు గురించి తెలుసుకొని, వాటర్ ప్లాంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళాలోకానికి మీడియా సంస్థ క్షమాపణ చెప్పాలి : డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట టౌన్ , ఏప్రిల్ 8 ప్రభాతవార్త :: : రాధాకృష్ణ ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే లో వైసీపీ నాయకులు వారి భార్యలను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను వైసీపీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. రాధాకృష్ణ ఓపెన్ హార్ట్ విత్ ఆర్కేలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆ వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నరసరావుపేట వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



ఆధ్వర్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, వైసీపీ శ్రేణులతో కలిసి స్థానిక పల్నాడు రోడ్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణ వావి వరసలు లేకుండా స్త్రీలను అవమాన పరిచినందుకు అతనిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ఓ ప్రముఖ పత్రికలో ఒక చిరుద్యోగిగా చేరి చంద్రబాబు చేత పెట్టుబడులు పెట్టించి ఆ పత్రికనే కైవసం చేసుకుని చైర్మన్ అయిన రాధాకృష్ణ బూతులు రాశారని విమర్శించారు. టీడీపీ పల్లకి మోస్తూ, ఇటువంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐ టూల్స్, ప్రోగ్రామ్స్ పై అవగాహన

రొంపిచర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త ::స్థానిక భావన డిగ్రీ కాలేజ్ (విక్టరి డిగ్రీ కాలేజి) లో బుధవారం ఏఐ టూల్స్, ఏఐ ప్రోగ్రామ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఏఐ సంస్థకు చెందిన హెచ్ ఆర్ సరల్ కుమార్ హాజరై, ప్రస్తుతం ఏఐ ప్రభావం ఎలా ఉంది, భవిష్యత్ లో ఏఐ వల్ల ఎలాంటి అవకాశాలు ఉంటాయి, వాటికి మనం ఎలా సిద్ధంగా ఉండాలన్న విషయాలపై విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనేడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పి. వేణుగోపాల్, హెచ్‌ఆర్ లు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్8, ప్రభాతవార్త: ఏఎన్‌యు పరిధిలో డిగ్రీ కోర్సులకు జనవరి/ఫిబ్రవరిలో నిర్వహించిన మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు బుధవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు 10194మంది హాజరుకాగా వారిలో



5535మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికల్లో 5037మందికి 3421మంది, బాలురలో 5157మందికి 2114మంది ఉత్తీర్ణులయ్యారు. రీవాల్యూయేషన్‌కు ఈనెల 22లోగా రూ.1640చెల్లించి దరకాస్తులు కోఆర్డినేటర్ కార్యాలయానికి పంపాలని ఏసిఇ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంలో రెక్టార్ శివరాం ప్రసాద్, యూజి పరీక్షల కోఆర్డినేటర్ ఎన్.వి.కృష్ణారావు, అడ్మిషన్ల డైరెక్టర్ బ్రహ్మాజీరావు, ఏసిటిఏ పి.సుధాకర్, నోడల్ ఆఫీసర్ ప్రకాశరావు, వై.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యులో ప్లేస్‌మెంట్ డ్రైవ్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్8, ప్రభాతవార్త: ఏఎన్‌యులో బుధవారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. క్యూస్ (గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్) నిర్వహించిన ఈ డ్రైవ్‌లో స్టాటిస్టిక్స్, మాథమాటిక్స్, ఇంగ్లీష్, తెలుగు, బయో కెమిస్ట్రీ, ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ కోర్సుల రెండో ఉడాది విద్యార్థులు పాల్గొన్నారు.



డెమో, ఇంటర్వ్యూల ఆధారంగా ఈ డ్రైవ్ జరిగింది. ఎంపికైన విద్యార్థుల వివరాలను కొద్ది రోజుల్లో ప్రకటించనున్నారు. ఈ ఇంటర్వ్యూలను క్విజ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ బుచ్చిబాబు, హెచ్ఆర్ జయలక్ష్మీ, స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ వాసుబాబు, , సబ్జెక్ట్ నిపుణులు డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్విజ్ కళాశాల సిబ్బంది వీసి,రెక్టార్, రిజిస్ట్రార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ లింగరాజు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ గోపీక2ష్ణ, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ పుణ్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు కెమిస్ట్రీలో ఇంటర్వ్యూలు**

వర్సిటీలోని కెమిస్ట్రీ విభాగంలో గురువారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు వారి సర్టిఫికెట్‌లు, జిరాక్స్ కాపీలు, లేటెస్ట్ బయోడేటాను తీసుకురావాలని సూచించారు. కొద్ది రోజుల క్రితం నిర్వహించిన ఇంటర్వ్యూలలో 57మందికి ఉద్యోగాలు వచ్చాయని, మరొక 22మంది షార్ట్‌లిస్ట్ అయ్యారని గుర్తుచేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఏఎన్‌యు వద్ద చలివేంద్రం ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్8, ప్రభాతవార్త: ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏఎన్‌యు మెయిన్‌గేట్ వద్ద బుధవారం వీసి గంగాధరరావు చలివేంద్రం ప్రారంభించారు. ఎండల తీవ్రత



దృష్ట్యా ఈ చలివేంద్రం ఏర్పాటుచేసినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య దివ్యతేజోమూర్తి తెలిపారు. ఈ సందర్భంలో వర్సిటీ లైబ్రేరియన్ ఆచార్య కె.వెంకట్రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి.శ్రీనివాసరావు, సునీత, సుజన, రాధిక, రవికుమార్, యుగంధర్ రెడ్డి, ఉమాశంకర్, సూర్యనారాయణ, నిరుపమ,సూపరింటెండెంట్ కె.కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు పాల్గొన్నారు.

# జీ ప్యాట్ పరీక్ష ఫలితాలలో చిప్స్ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య ఏప్రిల్ 7 ప్రభాతవార్త : నగరం లోని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారి చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఫర్ ఫార్మసీ 2026(జీ ప్యాట్) నందు జాతీయ స్థాయి ర్యాంక్ లతో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రినిపాల్ డా॥ సూర్యదేవర విద్యాధర తెలిపారు. దేశవ్యాప్తంగా



షుమారు 55392 మంది ఫార్మసీ విద్యార్థులు ఈ పోటీ పరీక్షకు హాజరు కాగా తమ కళాశాలకు చెందిన యమ్. కీర్తి 202 వ ర్యాంక్, సిహెచ్. దుర్గాదేవి 925 వ ర్యాంక్, షేక్. ఎన్. రంజాన్ బి 5172 వ ర్యాంక్ లు సాధించారని డా విద్యాధర వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డా॥ రాయపాటి శ్రీనివాస్ గారు, కార్యదర్శి డా++ సి. ఎస్. శ్రీనివాస్ గారు మరియు కళాశాల కోశాధికారి శ్రీ రాయపాటి గోపాలకృష్ణ గారు అర్హత సాధించిన విద్యార్థులను మరియు కళాశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ పోటీ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఎమ్. ఫార్మసీ లో ప్రవేశం సాధించడమే కాకుండా వారికి కేంద్ర ప్రభుత్వం నుండి నెలకు రూ. 12,500/ విద్యార్థి భృతి గా అందుతుందని అలాగే పి.హెచ్.డీ చేయుటకు కూడా ఎటువంటి అర్హత పరీక్ష వ్రాయకుండానే విశ్వవిద్యాలయాల్లో వీరికి ప్రవేశం లభిస్తుందని డా॥ విద్యాధర తెలిపారు.

# 10న అవగాహనలో మనమూ పాడుదాం రండి

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న 344వ మనమూ పాడుదాం రండి కార్యక్రమం ఏప్రిల్ 10వ తేది శుక్రవారం సాయంత్రం సంస్థ కార్యాలయంలో జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలియజేశారు.ఈ పాటల కార్యక్రమంలో వయస్సు అనుభవంతో సంబంధం లేకుండా ఎవరైనా వచ్చి పాటలు పాడేలా ఏర్పాటు చేయబడిందన్నారు.కార్యక్రమంలో ఇద్దరు సీనియర్ గాయకులకు సత్కార సభ ఏర్పాటు చేయబడిందన్నారు.మంచి పాటలు పాడుదాం...విందాం అనే అసక్తి ఉన్న వారందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీలలో జి.సి.కే.వి.ఎన్. డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయకేతనము'

గుంటూరు విద్య ఏప్రిల్ 8 ప్రభాతవార్త : గుంటూరు స్థానిక సంగడిగుంట లోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ది. 07.04.2026 మంగళవారము నాడు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచినారని కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు తెలిపారు. 76 కేజీల స్త్రీల విభాగము లో టి. నాగజ్యోతి ( బీ.కాం., మూడవ సంవత్సరం) గోల్డ్ మెడల్



.83 కేజీల. పురుషుల విభాగము లో షేక్ . అబ్దుల్ మతిన్ ( బీకాం, ద్వితీయ సంవత్సరం) సిల్వర్ మెడల్స్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారుఈ సందర్భంగా కళాశాలలో బుధవారము ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమమునకు కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ అధ్యక్షత వహించగా, బాబుజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు ముఖ్యఅతిథిగా విచ్చేసినారు.ముఖ్య అతిథి, బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రావీణ్యం కలిగి, రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించడం అభినందించదగిన విషయమని అన్నారు. క్రీడల వలన చురుకైన మేధాశక్తి కలిగి ఉంటారని, తద్వారా చదువులో మంచి ఉత్తీర్ణత సాధించడానికి దోహదపడుతుందని అన్నారు. అంతేకాక విద్యార్థిని జ్యోతి ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించడం ఎంతో సంతోషించదగిన విషయమని అన్నారు. కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ క్రీడలలో ప్రావీణ్యం ఉండటం వలన ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కలిగి సులువుగా ఉద్యోగాలు సంపాదించుకోవచ్చునని అన్నారు. మరియు వాతావరణ కాలుష్యాల వలన పలు విధాలైన వ్యాధులు సులువుగా వ్యాప్తి చెందుతున్న నేటి పరిస్థితులలో క్రీడలలో పాల్గొనడం ద్వారా దేహదారుద్యము మరియు వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువ కలిగి ఉండాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని నాగజ్యోతి మొదటి సంవత్సరం నుండి అనేక పోటీలలో పాల్గొని పలు పతకాలను సాధించినట్లు చెప్పారు. చివరిగా బాబుజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు విజేతలైన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదును బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ కమ్రుద్దీన్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి ఏ. శ్రీధర్ అధ్యాపకులు రాజరాజేశ్వరి, హరిలాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# 1010 రైతులకు రీసర్వే పట్టాదారు పాసు పుస్తకాలు

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం 1010 మంది రైతులకు రీసర్వే పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసే విధంగా అధికారులు సిద్ధం చేశారు.భట్టి ప్రోలు మండలంలోని గొరిగపూడికి చెందిన 535 రైతులకు,సూరేపల్లికి చెందిన 475 మంది రైతులకు రీసర్వే పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయనున్నారు.ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని బుధవారం సాయంత్రం హెలిప్యాడ్ స్థితిగతులను తెలుసుకునేందుకు హెలికాప్టర్ ట్రయిల్ రన్ నిర్వహించారు.సిఎం పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్,ఎస్పీ బి.ఉమామహేశ్వర్,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు,ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తదితరులు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

# రాజధాని గా అమరావతి ఆమోదం పట్ల బీజేపీ హర్షం

**తెనాలి టౌన్ ఏప్రిల్8(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నిర్ధారిస్తూ రాష్ట్రపతి,గెజిట్ ను ఆమోదించటం పట్ల భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం తెనాలి పట్టణంలోని గంగానమ్మపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని,స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా శంకుస్థాపన జరిగిందని,నేడు పార్లమెంటులో రాజధాని గా అమరావతి బిల్లు ఆమోదింపబడి, రాష్ట్రపతి చేత గెజిట్ విడుదల కావటం ఆంధ్రప్రదేశ్ పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో మెజారిటీ ప్రజలు రాజధానిగా అమరావతికి ఓటేశారని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక నిధుల ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేయూతనందిస్తుందని కేంద్రంలో ,రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కారు అభివృద్ధిలో పరుగులు పెడుతుందన



్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి కూటమి పార్టీల నాయకత్వంలో, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో అభివృద్ధిలో ప్రథమ స్థానం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కటారి వాసుదేవనాయుడు, అడపా సంపత్ రాయుడు,యేళ్ళకామేశ్వరరావు, పలువురు నాయకులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా పథంలో మంత్రి 'నాదెండ్ల' పుట్టినరోజు వేడుక

**-జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి ఆధ్వర్యంలో**

**వీరమహిళ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం**

**చిలకలూరిపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఒక వెన్నుముకలా, ఒక మార్గదర్శిలా నాదెండ్ల మనోహర్ నిలిచారని, రాజకీయాల్లో విలువలు, హుందాతనం ఎలా ఉండాలో ఆయన ప్రతి అడుగులోనూ ప్రస్తుతం అవుతాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో



కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. జనసేన పార్టీ నేత, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో ఎనోహర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఇటీవల మరణించిన యడ్లపాడు కు చెందిన జనసేన వీర మహిళ చెమిటిగంటి అమరేశ్వరి కుటుంబానికి భాసటగా నిలవడానికి రూ. లక్ష అందజేశారు. ఇప్పటికే ఆమె కుమార్తె లక్ష్మీ ప్రసన్న చదువు నిమిత్తం పూర్తి బాధ్యత స్వీకరిస్తున్నట్లు ప్రకటించిన బాలాజి నాదెండ్ల జన్మదినం సందర్భంగా కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం చేయూత అందించారు.

**సమాజం మెచ్చే నాయకుల్లా ఎదుగుదాం:** ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ మంత్రి నాదెండ్ల మనోహర్ పార్టీ వ్యూహకర్తగా, క్లిష్ట సమయాల్లో సమతూకాన్ని పాటిస్తూ జనసేనను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసే దిశగా నడిపించడంలో ఆయన కృషి అమోఘమని కొనియాడారు. రాజకీయాల్లో ఆవేశం కంటే ఆలోచన ముఖ్యమని అన్నారు. భావోద్వేగాల కంటే బాధ్యత ముఖ్యమని నాదెండ్ల మనోహర్ కార్యకర్తలకు చెబుతుంటారని, అదే బాటలో నడుస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన పుట్టినరోజు కానుక అని బాలాజి వెల్లడించారు. పౌరసరఫరాల మంత్రిగా నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలోని పేద ప్రజలకు అందాల్సిన రేషన్ వ్యవస్థలో ఆయన తీసుకువస్తున్న సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. మనోహర్ నాయకత్వంలో, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం మనమంతా ఒకే త్రాటిపై నడుద్దామని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా, సమాజం మెచ్చే నాయకులుగా ఎదగడమే మన లక్ష్యం కావాలని పిలుపు నిచ్చారు.

# ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికీ గాయాలు

**కంచికచర్ల ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పట్టణంలో జుజ్జూర్ రోడ్‌లోని భావన థియేటర్ దాటిన తర్వాత ఫౌండరీల వద్ద వసంత కాలనీలో నుండి రోడ్డు దాటుతున్న వసంత కాలనీకి చెందినకొండా నాగేశ్వరావు అనే వ్యక్తిని జుజ్జూరువైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయాలు అయ్యాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 వాహన సంఘటన స్థలానికి చేరుకొని వాహన నడుపుతున్న వ్యక్తిని చికిత్స నిమ్మిం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాన్ని అదుపులోకి తీసుకొని చేసిన తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సత్తెనపల్లి కళాకారులను కలిసిన జబర్దస్త్ పైమ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో బుధవారం నాడు అమరావతి పరిసర ప్రాంతాలలో షూటింగ్ నిమిత్తం ప్రముఖ నటి జబర్దస్త్ పైమ విచ్చేశారు. సత్తెనపల్లిలో రాత్రి విశ్రాంతి తీసుకుని సత్తెనపల్లిలో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న కల్లూరి ఆర్ట్స్.ఎన్నో సాంస్కృతిక



కళా రంగ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైతన్య కళా స్రవంతి కార్యవర్గాన్ని సత్తెనపల్లి కళాకారులను. మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తెనపల్లి కళాకారులు ఆమెను పూలమాలతోనూ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పి.వెంకటేశ్వర్లు డైరెక్టర్. ఆనంద్ చిన్న నాయన వరపు కల్లూరి నాగ బ్రహ్మాచారి. గుర్రం వెంకటేశ్వర్లు. గంత శ్రీనివాసరావు. గుండవరపు అమర్ నాథ్. కాటుమాల దావీదు. రాయుడు తదితర కళాకారులు పాల్గొన్నారుజ

# ఉపాధి హామీ పథకంలో న్యూ ఎన్ఎంఎంస్ యాప్

**- తీరుతున్న కష్టాలు,శ్రామికుల సంతోషం**

**సత్తెనపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం జరుతున్న పనులలో హాజరైన శ్రామికులకు ఫేస అథెంటియేషన్ ద్వారా హాజరు నమోదు చేయబడుతున్న సంగతి తెలిసిందే. దీనికోసం కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు సమన్వయంతో ఎన్ఎంఎంఎస్ 3.7.0 ఆంధ్ర ఎపికే అనే న్యూయాప్‌ను ఇవ్వడం జరిగింది. దీనితో ప్రస్తుతం జరుగుతున్న పనులకు హాజరువుతున్న శ్రామికులకు



హాజరు వేయుటకు (అంటే ఫేస్ ద్వారా )న్యూ యాప్‌తో 2 సెకన్లు సమయంలోనే వారి ఫేస్ ద్వారా వారికీ హాజరు నమోదు జరుగుతుంది, ప్రస్తుతం శ్రామికులకు ఎటువంటి ఇబ్బంది లేదని, పనిచేసిన ప్రతి ఒక్కరికి ఎన్ఎంఎంస్ 3.7.0 ఆంధ్రా ఎపికె న్యూ ద్వారా వారికీ హాజరు నమోదు చేస్తున్నామని అధికారులు తెలిపారు. న్యూ యాప్‌తో మాకష్టాలు తీరుతున్నాయని అని శ్రామికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలం లో మొత్తం 22 గ్రామాలలో పనులు ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు.

# పాఠశాల యాజమాన్యాలతో సమీక్ష సమావేశం

**పెదకూరపాడు ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని ప్రైవేటు, ఎయిడెడ్ ,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు హెచ్ పి సి వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని ఎంఈఓ ఏ కుల ప్రసాదరావు,సత్యనారాయణ



కోరారు.ఈ బాధ్యతను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని తెలియజేశారు.ప్రైవేట్ పాఠశాలలు నందు యూనిఫాం, నోట్ బుక్స్, బెల్టు, టై మొదలుకు వస్తువులను పాఠశాల ఆవరణంలో ఇట్టి పరిస్థితుల్లో అమ్ముటకు వీలు లేదు. ప్రైవేట్ పాఠశాలల్లో దీన్ని అతిక్రమించిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒంటిపూట బడులు సకాలంలో క్లోజ్ చేయడం మరియు ఎవరు కూడా మధ్యాహ్నం పాఠశాల నడప రాదు. పాఠశాలలకు ప్రభుత్వ పర్మిషన్ కావాలంటే తప్పనిసరిగా పక్కా బిల్డింగ్ అయ్యి ఉండవలెను రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలు మేరకు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ ఎం శివ నాగేశ్వరావు షేక్ ఖలీల్ ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిస్టర్. అర్పిత సిస్టర్. విజయరాణి శిరీష ఎన్ కోటేశ్వరావు లలిత్ బాబు కవిత బాల రెడ్డి మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బెజవాడలో రూ.2కోట్ల హవాలా సొమ్ము పట్టివేత

**-ఇద్దరు నిందితుల అరెస్ట్ -నేడు ఇన్‌కంటాక్స్ అధికారులకు స్వాధీనం చేయనున్న వైనం**

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** బెజవాడలో గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.2 కోట్ల హవాలా సొమ్ము మంగళవారం అర్ధరాత్రి బయటపడింది. గుణదల సిఐ తెలిపిన వివరాల ప్రకారం గుజరాత్‌కు చెందిన బలవంత్‌సింగ్ సోలంకి,చోహాన్ అల్పేష్‌కుమార్‌లు గుజరాత్‌లో అమిత్ అనే సేట్ వద్ద పనిచేస్తున్నారు. ఆయన ఆదేశాల ప్రకారం మంగళవారం రాత్రి టాటా నెక్సాన్ కారులో విజయవాడ నగరానికి వచ్చారు. తిరిగి ఆ సేట్‌ను సంప్రదిస్తే ఆ రూ.2 కోట్ల హవాలా సొమ్ము ఎవరికివ్వాలో తెలియచేస్తాడని, ఆయన ఫోన్ కోసం వేచి చూస్తుండగా గుణదల ప్రాంతంలో గుణదల సిఐ వారి కారును పట్టుకుని తనిఖీ చేశారు. ఆ తనిఖీలో రూ.2 కోట్ల సొమ్ము బయటపడింది. దానికి సంబంధించి ఏ విధమైన పత్రాలు, కాని బిల్లులు కాని చూపించక పోవడంతో దానిని హవాలా సొమ్ము అని పోలీసులు నిగ్గు తేల్చారు. వీరిద్దరిపై కేసు నమోదు చేశారు. వీరిని నేడు ఇన్‌కంటాక్స్ అధికారులకు అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో కీలక నిందితుడైన సేట్ అయిన గుజరాత్‌కు చెందిన అమిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతను పట్టుబడితో ఈ కేసులో మరిన్ని వివరాలు దొరకవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

# పోలీసు కమీషనరేట్ పరిధిలో సెక్షన్30 యాక్ట్ అమలు

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. ప్రజా జీవనానికి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా,శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ఉండేందుకు,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సజావుగా శాంతి భద్రతలు పరిరక్షించడానికి పోలీస్ కమీషనర్,మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మెజిస్ట్రేట్ రాజశేఖరబాబు పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈ నెల 10వ తేదీ నుండి జులై 9వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ప్రకారం నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి సభలు,సమావేశాలు,ఊరేగింపులు,నిరసన,ధర్నా కార్యక్రమాలను పోలీసు వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని, నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# పాషా మృతి వైకాపాకు తీరని లోటు

**- పలువురు మైనార్టీ నేతల నివాళులు**

**ఎ కొండూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** వైసిపి అధినేత మాజీ సిఎం జగనన్నకు పార్టీ ఆవిర్భావం నుండి వీరాభిమానిగా ఉంటూ పార్టీ పటిష్టతకు అభివృద్ధికి కృషి చేస్తున్న నియోజక వైసిపి మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ భాయ్ సోదరుడు మజహర్ పాషా-52 బుధవారం తిరువూరులో హార్ట్ ఎటాక్‌తో మృతి చెందారు. మజహర్ పాషా మృతి నియోజకవర్గ మైనార్టీ వర్గాలకు పార్టీకి తీరని లోటని పలువురు వైసిపి నేతలు నివాళులర్పించారు. నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ బాయ్‌తో పాటు పలువురు వైసిపి మైనార్టీ నేతలు మజహర్ పాషా మృతదేమాన్ని సందర్శించి నివాళులర్పించారు. సందర్శించి నివాళులర్పించారు. మజహర్‌పాషా కుటుంబానికి అల్లా మనోధైర్యం కల్పించాలని పలువురు దువా (వేడుకోలు) చేశారు.



